



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబరు 21, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## నడ్డా హామీలు ఎందుకు
# అమలు కాలేదు?

### ప్రజాబలంతో గెలవలేక నేతల కుయుక్తులు

**ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టిన టీఆర్ఎస్ సర్కార్**

**ఫ్లోరోసిస్ నిర్మూలనకు బీజేపీ ఏం చేసింది?**

**పని చేసినం.. అవి చెప్తం.. ఓట్లు అడుగుతం**

**తెలంగాణ భవిష్యత్తుపై ఉపఎన్నిక ప్రభావం**

**మునుగోడు ఓటర్లు విజ్ఞతతో ఓటు వేయాలి**

**ఐటీ, పురపాలక మంత్రి కే తారకరామారావు**

**కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరిన**

**మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్**



హైదరాబాద్: బీజేపీ ఓ నీతి, జాతి లేని పార్టీ అని ఐటీ, పురపాలక శాఖల మంత్రి కే తారకరామారావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ధనబలంతో.. ధన మదంతో మునుగో డు ప్రజలను గెలవాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాబలంతో గెలవలేక రాజ్యాంగబద్ధ సంస్థలను అడ్డుపెట్టుకొని శిఖండి రాజకీయం చేస్తున్నదని దుయ్యబట్టారు. బీజేపీ నేతలకు దమ్ముంటే తెలంగాణకు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. బీజేపీ వికృత విధానాలను సహించలేక ఆ పార్టీకి రాజీనామా చేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ గురువారం తెలంగాణ భవన్‌లో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతోపాటు మర్రిగూడ మండల మాజీ ఎంపీపీ అనంతరాజు, చౌటుప్పల్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ మల్లేశం, 6వ వార్డు కౌన్సిలర్ నాగరాజు తదితరులు టీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఆత్మగౌరవానికి భంగం కలిగితే ఊరుకోబోమంటూ మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, ఆయన అనుచరులు పార్టీలోకి వస్తున్నందుకు హృదయపూర్వక స్వాగతం పలికారు. రాష్ట్రంలో బీజేపీ ఒక విష సంస్కృతికి తెరలేపిందన్నారు. నల్లగొండ ప్రజలను ధన బలంతో, మునుగోడు ప్రజలను ధన మదంతో గెలవాలని ఆ పార్టీ చూస్తున్నదని మండిపడ్డారు. నల్లగొండ ప్రజలు చైతన్యవంతులని, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ ఫలితమే ఇక్కడా పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడులో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తారని, తెలంగాణ ఉద్యమంలో జైలుకు పోయి వచ్చిన ఉద్యమ బిడ్డ కూసుకుంట్లను ప్రజలు గుండెలకు హత్తుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.



## ఇదే చివరి అవకాశం!

హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అంగీకారంతోనే 'రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఆర్ఎంసీ)'ని ఏర్పాటు చేసుకున్నామని.. అయినా ఏ అంశంపైనా ఏకాభిప్రాయం కుదరలేదని ఆర్ఎంసీ కన్వీనర్, కృష్ణా బోర్డు సభ్యుడు రవికుమార్ పిళ్లై అసంతృప్తి వ్యక్తం చేశారు. "రూల్‌కర్వ్, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో విద్యుదుత్పాదన ఏ సమయంలో చేయాలి? మిగులు జలాల లెక్కింపునకు ప్రాతిపదిక ఏంటి? అనే అంశాలపై నెలరోజుల్లోపు నిర్ణయం తీసుకునేందుకు ఇరు రాష్ట్రాల అంగీకారంతోనే ఆర్ఎంసీ ఏర్పాటు చేశాం. నెలరోజులు కాదు.. ఐదునెలలు గడుస్తున్నా, ఐదు సమావేశాలు జరిగినా.. ఏ అంశంపైనా ఏకాభిప్రాయం కుదరలేదు. చివరిసారిగా చెబుతున్నాం. ఆఖరుగా ఆరో సమావేశం పెట్టనున్నాం నవంబరు మూడో వారంలో ఆ సమావేశంలో మూడు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరి, వాటిపై సంతకాలు చేయకపోయినా.. తెలుగు రాష్ట్రాలు హాజరుకాకపోయినా ఆర్ఎంసీ విఫలమైనట్లు కృష్ణానదీ యాజమాన్య బోర్డుకు నివేదిస్తాం" అని పిళ్లై తెలుగు రాష్ట్రాలకు స్పష్టం చేశారు.ఈ మేరకు ఇప్పటిదాకా జరిగిన ఆర్ఎంసీ సమావేశాల సారాంశంతో ఇరు రాష్ట్రాలకు లేఖ రాశారు. ఆర్ఎంసీ సమావేశాలకు ఇరు రాష్ట్రాలు పోటాపోటీగా గైర్హాజరవడంతోపాటు పదేపదే విజప్తి చేసినా పట్టించుకోకపోవడంతో చిర్రెత్తుకొచ్చిన ఆర్ఎంసీ కన్వీనర్.. ఈ నెల 17న జరిగిన సమావేశంలో తీవ్రస్థాయిలో మండిపడినట్లు తెలిసింది.




**మునుగోడు ఉప ఎన్నికపై**

**మరిన్ని వార్తలు 4,5 పేజీల్లో**

## కేసీఆర్‌కు ఎన్ని సమాధులు కట్టించాలి

నాంపల్లి, అక్టోబరు 20: ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్‌కు ఎన్ని సమాధులు కట్టించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు.



గురువారం నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని స్వాములవారి లింగోటం, వడ్డేపల్లి, చిట్టంపాడు గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోలలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ నిరంకుశ, అహంకార, కుటుంబ ప్రభుత్వాన్ని దించడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. టీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన కమ్యూనిస్టులకు సిగ్గుండాలని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలను కేసీఆర్ పాదాల దగ్గర పణంగా పెట్టారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో టీఆర్ఎస్ ప్రభుత్వం కమ్యూనిస్టు నాయకుడిని హత్య చేసిందని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకత్వానికి చిత్తశుద్ధి, దమ్ము, ధైర్యం ఉంటే మునుగోడు నియోజకవర్గంలో పోటీ చేయాలి కానీ, కేసీఆర్‌కు మద్దతు ఎలా తెలుపుతారని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా మునుగోడులో పోటీలో ఉన్న కమ్యూనిస్టులు ఇతర పార్టీలకు ఎలా మద్దతిస్తారని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో మంది ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు అసమ్మతితో ఉన్నారని సంజయ్ పేర్కొన్నారు.

## ఎన్నికలకు బలగాల బృందం సిద్ధం

**సంస్థాన్ లో ఫ్లాగ్ మార్చ్**



5లో

## బ్రిటన్ ప్రధాని రాజీనామా



లండన్: ఆశలు రేకెత్తించే హామీలిచ్చి.. పార్టీలో నాయకత్వ స్థానానికి జరిగిన హెూరాహెూరీ ఎన్నికలో గెలిచి.. ఆపై పాలనలో అంచనాలను అందుకోవడంలో విఫలమై.. ఆర్థిక అస్థిరతతో విమర్శల్లో కూరుకుపోయి.. రాజకీయంగా విశ్వాసం కోల్పోయిన బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అయింది. ఆమె గురువారం పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు లేఖను బ్రిటన్ రాజు చార్లెసకు పంపారు. గురువారం అధికారిక నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రస్ ఈ విషయం వెల్లడించారు. తదుపరి ప్రధానమంత్రి ఎన్నికయ్యే వరకు తాను బాధ్యతల్లో కొనసాగనున్నట్లు చెప్పారు."దేశంలో తీవ్ర ఆర్థిక అస్థిరత, అంతర్జాతీయంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్న సమయంలో ప్రధానిగా ఎన్నికయ్యా. ఉక్రెయిన్- రష్యా యుద్ధంతో బ్రిటన్‌కు మరింత ఇబ్బందికర పరిణామాలు ఎదురయ్యాయి. పార్టీలో విశ్వాసం కోల్పోయా. ప్రధానిగా ఎన్నికయ్యే క్రమంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాను" అని రాజీనామా విషయం వెల్లడి సందర్భంగా ట్రస్ పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వ రేసులో భారత సంతతి రిషి సునాక్‌ను ఓడించి.. సెప్టెంబరు 5న ట్రస్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఆమె కేవలం 45 రోజుల పాటు మాత్రమే పదవిలో ఉన్నారు. బ్రిటన్ చరిత్రలో అతి తక్కువ కాలం పదవిలో ఉన్న ప్రధాని ట్రస్ కావడం గమనార్హం.వాస్తవానికి కొత్త ప్రభుత్వం ఏర్పాటైన కొన్ని నెలల కాలాన్ని.. రాజకీయాల్లో 'హనీమూన్'గా వ్యవహరిస్తుంటారు. ఈ కాలంలో సర్కారు తీసుకునే చర్యలను పెద్దగా విమర్శించరు. కానీ, ట్రస్ విషయంలో ఇలా జరగలేదు. ఆమె ప్రధాని అయిన 18 రోజులకు.. సెప్టెంబరు 23న ప్రవేశపెట్టిన మినీ (మధ్యంతర) బడ్జెట్ తీవ్ర విమర్శలకు దారి తీసింది. సొంత పార్టీ కన్జర్వేటివ్ (టోరీ) సభ్యులే దీనిని గట్టిగా వ్యతిరేకించారు. ఇంధన ధరలపై తక్షణమే కార్యాచరణకు దిగుతానని, సంస్కరణల ద్వారా ఆర్థిక రంగానికి స్థిరత్వం తెస్తానని హామీ ఇస్తూ పార్టీ సభ్యుల మద్దతు చూరగొన్న ట్రస్.. పనితీరులో అంచనాలను అందుకోలేక పోయారు.


**విజయదశమి శుభాకాంక్షలతో...**

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

**ఉప్పల వెంకటేష్,** నెట్ వర్క్ ఇంచార్జీ

919949222450

# 3.00.000.రూపాయలు చెన్నకేశవ స్వామి దేవాలయానికి ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## 1.50.000 రూపాలు చెక్కును అందజేసిన ఎగ్జిక్యూట్ మెంబర్ సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి

అమంగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయ నిర్మాణంలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 3 లక్షల రూపాయలు విరాళాలు ప్రకటించారు అందులో భాగంగా ఈరోజు ఆయన ఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి లక్ష రూపాయల చెక్కును చెన్నకేశవ దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గోరేటి నరసింహా కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కాలే మల్లయ్య ప్రధాన కార్యదర్శి గోరేటి దేవేందర్ కోశాధికారి గున్నమల్ల జగన్ కౌన్సిలర్ చెన్నకేశవులు డైరెక్టర్ ఎనుముల రమేష్ మరియు కుమార్ నరసింహ మల్లేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బిగ్ షాక్

**రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీలకు చేరిన అమంగల్ బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలు**

**ప్రతి పక్షాలకు గుండెల్లో గుబులు పెట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ**

**గులాబీ జెండాయే అందరికి అండ.. సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష**

**అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరికలు**

**రాష్ట్రనేత గోలి శ్రీనివాస్ రెడ్డి..బీజేపీ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు**

**కల్వకుర్తి నియోజకవర్గం లో బిఆర్ఎస్ అభివృద్ధికి ఆగని వలసలు**



వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ నుంచి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరిక గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్ రెడ్డి గులాబీ జెండాయే అందరికి అండ అని ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామ రక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు గత ఎనిమిదేండ్లుగా రాజకీయాలకతీతంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరికలు అభినందనీయమని ఆయన అన్నారు.గురువారం నారాయణ పూర్ గ్రామంలోని అయన స్వగృహం లో ఆమన గల్లు మున్సిపాలిటీ కీ చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జంతుక శివ,మహేష్,హర్ష, భరత్, రాజశేఖర్, వంశీ, సాయి, కాంత్, రాఘవేందర్, సమీర్, ఇమ్రాన్, ఓంసాయి, రాజు బల్వీర్, రాజేష్, గోరటి భరత్, సుశీల్ ఆనంద్,మధు నవీన్,రాములు మహేష్,కన్నా, హరి,దాదాపు 100 మంది బిఆర్ఎస్ పార్టీ లో చేరగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు కల్వకుర్తి నియోజకవర్గం తో పాటు రాష్ట్రం లో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెరాస పార్టీలో చేరడం జరిగిందని, కొత్త పాత తేడా లేకుండా అందర్నీ సమానంగా చూసే పార్టీ ఒక్క తెరాస పార్టీ నే అని అన్నారు అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని తెరాస పార్టీలో కేసీఆర్ నాయకత్వంలో అందరూ పని చెయ్యాలని తెరాస పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని అందరు పార్టీ కోసం కలిసికట్టుగా పని చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గోరటి శ్రీనివాస్,అంజి నాయక్,నాగర్ కర్నూల్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గుమ్మా కొండ రాజు,తలకొండ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,ఆమన గల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, యువనాయకుడు చలి చీమల సతీష్, రాజశేఖర్,సుమన్ నాయక్,తారసింగ్,ఉపసర్పంచ్ నరసింహ,మణిపాల్,చిరంజీవి, శ్రీకాంత్, మైసయ్య, భీమరాజ్ ,విజయ్,జంతుక కిరణ్,శివ కుమార్,గుజ్జరి గోపి, బన్నే.శేఖర్,గిరి,నరేష్,రమేష్,సురే%శీ% దర్, హన్మతునాయక్ ,గణేష్,మధు, గణేష్, కుమార్, విజయ్, ఉపేందర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం చేపట్టిన ఆమనగల్ మున్సిపాలిటీ కమిషనర్ శ్యాంసుందర్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో గురువారం రోజు మున్సిపాలిటీ కమిషనర్ శ్యామ్ సుందర్ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమములో భాగంగా ప్రజలు తమ ఇండ్లలో వాడివేసిన చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నడుపుతున్న ప్రత్యక వాహనాలలో పడేయాలని తడి చెత్త పొడి చెత్త ను వేరువేరుగా పాడిసేందుకు అవసరమైన బుట్టల వినియోగంపై వార్డు ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజలంతా వ్యక్తి గత పరిశు భ్రత తో పాటు ఇండ్ల పరిసరాలను శుభ్రాంగా ఉంచుకోవాలి, అంటూ వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించుకోవాలి. స్వచ్ఛ్ ఆమనగల్లు గా మున్సిపాలిటీని తీర్చి దిదేందుకు మురిపాల అదిఆకారులకు పాలకవర్గానికి ప్రజలంతా సహకరించాలి కోరడం జరిగింది. ఈ కార్యక్రమములో కౌన్సిలర్ చెక్కల లక్ష్మన్,మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు





## కోరుట్ల మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్, కోరుట్ల 20 : గురువారం కోరుట్ల పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, జెడ్పిటిసి దారిశెట్టి లావణ్య, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు చీటీ స్వరూప, మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ గుడ్ల లక్ష్మి, కౌన్సిలర్లు తాడెపుకముల, పుప్పాల ఉమాదేవి, బద్ది సుజాత, బట్టు రాధిక, పోగుల ఉమారాణి, టిఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు గంటేడి నందిని, కోఆప్షన్ సభ్యులు రేంజర్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## ఈదమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

### జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామానికి వరికుప్పల ఈదమ్మ రెండు రోజుల క్రితం చనిపోవడంతో గ్రామ యువత పట్నం కుమార్,మైలారం రాజు ద్వారా ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ కి సమాచారం ఇవ్వడంతో మండలానికి చెందిన వగ్గు మహేష్,ఆర్కోటం కృష్ణ ద్వారా బాధిత కుటుంబానికి రు 3000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లెపల్లి శ్రీశైలం,గండికోట శ్రీను,మహేష్,చింటు పాల్గొన్నారు



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

### ఆర్థిక సాయం అందించిన నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : తలకొండపల్లి మండలం రంగారెడ్డి జిల్లా చెన్నారం గ్రామ గ్రామపంచాయతీ బోడియ తండాలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం రాత్లావత్ కోమటి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 3000 వెల రూపాయలు ఆర్థిక సాయం అంద చేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి మరియు 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన చెన్నారం సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, వార్డు మెంబర్ రమేష్ నాయక్, ఎర్ర చందు నాయక్, నాయకులు ఈదప్ రెడ్డి బుచ్చిరెడ్డి, చంధ్యా నాయక్, నరసింహ, పాప నాయక్, తౌరియా, రామచందర్ ,కళ్యాణ్, దితరులు పాల్గొన్నారు




## జగిత్యాల జిల్లా : కథలాపూర్ మండలానికి చెందిన యువతి ఆత్మహత్యకు కారణమైన నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

వార్త మిర్రర్, కోరుట్ల 20 : ప్రేమ పేరుతో మోసపోయానని ఈనెల 12వ తారీఖు న సదరు 22 సంవత్సరాల యువతీ ఆత్మహత్య చేసుకోగా అందుకు కారణమైన యువకుడు రుద్రంగి గ్రామానికి చెందిన బైరి జలంధర్ మరియు అందుకు ప్రోత్సహించిన మరొక వ్యక్తిని వేములవాడకు చెందిన బైరి రాజం లను ఈరోజు అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ నిమిత్తమై తరలిస్తున్నట్టు కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు తెలిపారు. కాగా ప్రేమ పేరుతో వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ల ద్వారా ఆడపిల్లల ఆకర్షించి వారిని వేధింపులకు గురి చేస్తే చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆడపిల్లలు సైతం ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.



## రైతులకు పాడియావుల పౌష్టిక ఆహార మందులను పంపిణీ చేస్తున్న నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి అమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : తలకొండపల్లి మండల రంగారెడ్డి జిల్లా చెన్నారం గ్రామ పంచాయతీ లో నిర్వహించిన గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పౌష్టికాహార మందులను పంపిణీ చేసిన ఆమనగల్ మార్కెట్ ఛైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న బాస్కర్ రెడ్డి తలకొండపల్లి వెటర్నరీ డాక్టర్ శంకర్, విజయ డైరీ మేనేజర్ రాధిక , నరేందర్ రెడ్డి, స్టాఫ్, నర్సింమ వార్డు మెంబర్లు రమేష్ నాయక్ ,నర్సింమ, రైతులు మలయా, చంధ్యా నాయక్, ఈదప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కళ్లు రాజేశ్వర్ రెడ్డి, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు



## మేళ్లచెరువు తండాలో బిజెపి ఇంటింటి ప్రచారం

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 20 :మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మెళ్లచేర్వు తండాలో ఇంటి ఇంటి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న బూత్ ఇంచార్జి బిజెపి సీనియర్ నాయకులు రాసాల వెంకటేశ్.. బిజెపి నాయకులతో కలసి ప్రచారంలో మాట్లాడుతు ప్రతి ఒక్కరు కచ్చితంగా బి జె పి పార్టీ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి పార్టీ గెలుస్తుంది తండాలు బాగుపడతాయని బిజెపి సీనియర్ నాయకులు రాసాలా వెంకటేష్ అన్నారు ఈ ప్రచారంలో బిజెపి నాయకులు బానోత్ కిరణ్ నేనావత్ సురేష్ , సురేశ్ మేగావత్ లింగ నాయక్ వడ్త్యా భాస్కర్ నేనావత్ శివ నేనావత్ రమేష్, లక్మా మంగ్య తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.



## ఆమనగల్లు శ్రీ వెంకటేశ్వర టాకీస్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ , నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ సీఐ జాల ఉపేందర్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ పట్టణంలో శ్రీ వేంకటేశ్వర సినిమా హల్ ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. సి ఐ జాల.ఉపేందర్. మున్సిపల్ కన్వీనర్ పత్య నాయక్ .పోలేపల్లి ఎంపిటిసి కుమార్ మండల గ్రామాల మరియు మున్సిపల్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## హైదరాబాద్ ఓటర్స్ ఆత్మీయ సమ్మేళనం

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 20 : రేపు హైదరాబాదులో నివాసం ఉన్నటువంటి ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు,సంస్థాన్ నారాయణపూర్ గ్రామ సర్పంచ్, సికిలమెట్ల శ్రీహరి తెలియజేశారు. హైదరాబాదులో స్థిరపడ్డ ఓటర్లు అందరూ తమ కుటుంబాలతో హాజరవ్వాలని శ్రీహరి కోరారు, ఈ యొక్క కార్యక్రమమునకు మంత్రులు కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్ మరియు ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ లు పాల్గొంటారని సికిల మెట్ల మెట్ల శ్రీహరి తెలిపారు

## తెలంగాణ భారత్ జూడో యాత్ర పబ్లిసిటీ కమిటీ మెంబర్‌గా బిర్ల ఆయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : భారత్ జోడో యాత్ర తెలంగాణలో అడుగుపెడుతున్న సందర్భంగా యాత్రలో భాగంగా పబ్లిసిటీ కమిటీ మెంబర్ టిపిసిసి మేంబర్ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య గారిని నియామకం



## మూడు గ్రామాలలో కాంగ్రెస్ ప్రచారం

రంగారెడ్డి జిల్లా అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 20 : ఈరోజు చౌటుప్పల్ మండలంలోని తూర్పు గూడెం, సింగరాయ చెరువు, మందల్ల గూడెం గ్రామాలలో దాదాపు 150 మంది కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు డిసిసి మాజీ జిల్లా కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి తెలియజేశారు గ్రామాలలో ప్రచారం చేస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఘన విజయం సాధించడం తద్యమని నల్ల నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నల్ల గోవర్ధన్ రెడ్డి, యాట మంజుల, యాట గోవర్ధన్, యాట కమలమ్మ, ఒంటెద్దు ఎల్లమ్మ, మంద వెంకటేశ్వర రెడ్డి, నీళ్ల రామస్వామి యాట నాగరాజు, రేవూరి మహేందర్ రెడ్డి తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు అని నరేందర్ రెడ్డి తెలిపారు



## ప్రతీ గడపకూ సంక్షేమ ఫలాలు కసిరెడ్డి నారాయణరెడ్డి కేఎన్ఆర్ యూవసేన

### తుమ్మలపల్లి గ్రామంలో వృద్దుడీతో మాట్లాడుతున్న విజయ్ రాథోడ్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ పథకాల ఫలాలు ప్రతీ గడపకూ అందుతున్నాయని ఎమ్మెల్సీ కేఎన్ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు.ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి ఆదేశాల మేరకు గురువారం నాంపల్లి మండలంలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన స్వార్థం కోసం మునుగొడుకు ఉపఎన్నికలు తీసుకొచ్చాడన్నారు



## తడి పొడి హానికర చెత్త గురుంచి అవగాహన కల్పించిన మున్సిపల్ కౌన్సిలర్ మడవేణి నరేష్

వార్త మిర్రర్, కోరుట్ల 20 : కోరుట్ల పట్టణం లోని 22 వ వార్డులో తడి పొడి హానికర చెత్త గురుంచి అవగాహన కల్పించిన మున్సిపల్ కౌన్సిలర్ మడవేణి నరేష్. సానిటర్ ఇన్స్పెక్టర్ గజనంద్.సి ఓ .శ్రీను. ఆర్పీ మాధురి22 వ వార్డ్ మహిళలు మహిళమండల నాయకురాళ్లు పలుగోని.మున్సిపల్ నింబంధాల ప్రకారం తడి పొడి చెత్త వేరు చేసి ట్రక్టర్ కు ఆటోకు విడి విడిగా ఇస్తాం అని ప్రమాణం చేసిన వార్డు ప్రజలు.వార్డు ప్రజలను అభినందించిన మున్సిపల్ సానిటర్ ఇన్స్పెక్టర్ గజనంద్ తదితరులు పాల్గొన్నారు.



## ధనుక కంపెనీ మిర్చి రైతుల అవగాహన సదస్సు

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గురువారం ధనుక కంపెనీ మిర్చి రైతుల అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో ధనుక కంపెనీ తెలంగాణ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ ఎస్ ఎం ఈ శంకర్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ నూతనంగా ఆవిష్కరించబడిన డిసైడ్ మందు మిర్చి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు డిసైడ్ ను మిర్చి పంటలో వాడడం వలన నల్లి తెల్లదోమ తామర పురుగు అన్ని రకాల రసం పీల్చే పురుగులు బారినుండి మిర్చి పంటను దీర్ఘకాలికంగా పంటను సంరక్షించుకోవచ్చు అని తెలిపారు డిసైడ్ వలన మిర్చి లో మరింత పూత కాయ అధికంగా వచ్చి దిగుబడి పెరుగుతుంది అన్నారు అలాగే ఇప్పుడున్న పరిస్థితుల్లో అధిక వర్షాల వల్ల మిర్చి పంటలు తెగుళ్ల బారినుండి సంరక్షించు కోవడానికి కొనికా ఎకరానికి 300 గ్రాములు వాడడం వల్ల మిర్చి పంట లో వచ్చే ఆకు మచ్చ కాయ మచ్చ కొమ్మ ఎండు తెగులు బారినుండి పంటను సంరక్షించుకోవచ్చు అని తెలిపారు అలాగే మిర్చి పంటకు సంబంధించిన లస్టర్ గురించి తెలిపారు. వెట్ సిట్ ను ప్రతి మందులో 100 ఎం.ఎల్ కలిపి వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ల పల్లి గ్రామ సర్పంచ్ రాజు రీజినల్ మేనేజర్ శ్రీరామ్ వరంగల్ సేల్స్ మేనేజర్ కొత్త జితేందర్ రెడ్డి మరియు టీఎస్ ఓ సర్దార్ ధనుక డాక్టర్స్ జయప్రకాశ్ చిరంజీవి అధిక సంఖ్యలో 4 గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి పుల్లెల గోపీచంద్

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 13 బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ పోటీలు మిర్యాలగూడ పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ ఎరీనా లో జరుగుతున్న పోటీలకు గురువారం పద్మభూషణ్, చీఫ్ కోచ్ ,రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్ సందర్శించారు. పుల్లెల గోపీచంద్ ను క్లియో స్పోర్ట్స్ ఎరీనా నిర్వాహకులతో పాటు మున్సిపల్ చైర్మన్ తిరునగరి భార్గవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, డాక్టర్ రామారావు, డాక్టర్ శేఖర్ రెడ్డి అంజయ్య లు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ పోటీల ద్వారా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో సుమారు మూడు వేలకు పైగా బ్యాడ్మింటన్ కోచింగ్ సెంటర్లు కొనసాగుతున్నాయని, ఈ కేంద్రాల ద్వారా పెద్ద సంఖ్యలో క్రీడాకారులు బ్యాడ్మింటన్ క్రీడల్లో శిక్షణ తీసుకుంటున్నారని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం తో పాటు కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమములో క్లియో స్పోర్ట్స్ ఏరిన నిర్వాహకులు కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్, వేటూరి శ్రీనివాసు, రంగా హరినాథ్, కౌన్సిలర్లు ఉదయభాస్కర్ పాల్గొన్నారు.




## వాలీబాల్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం దేవునిపడకల్ గ్రామంలో వాలీ బాల్ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ తన స్వంతంగా 3.50.000 (మూడున్నర) లక్షల రూపాయల తో నిర్మించిన ఉచిత వాలీబాల్ శిక్షణ (క్రీడా పరికరాలు),మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం,క్రీడాకారులకు,కళాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచ్చేసి ఆలయ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి,తో కలిసి ప్రారంభించారు. ఇటీవల జాతీయ స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన కృష్ణ చైతన్య,మహేష్ లను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి గ్రామపంచాయతీలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బి. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ .శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి. సీఐ జాల ఉపేందర్, ఎస్సై వెంకటేష్ యాదవ్, రైతు సంఘం అధ్యక్షుడు. నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు. శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్ రమేష్,మాజీ సర్పంచ్ శంకర్ ,మాజీ ఎంపీటీసీ రవి,ఉప్ప సర్పంచ్ తిరుపతి,కృష్ణయ్య,మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్,నాయకులు సత్యం,విజయ్ రెడ్డి,స్వామి,కృష్ణయ్య,మల్లేష్,రాజు,కిషన్ నాయక్ గ్రామస్థులు,యువకులు వాలిబాల్ యూత్ సభ్యులు,మహేష్. మహేష్ ,రాజు,వెంకటేష్,శ్రీశైలం, శ్రీహరి, జంగయ్య,హరి కృష్ణ, బాలు,దుర్గా తదితరులు పాల్గొన్నారు

## ఫైలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

హుజూర్నగర్ అక్టోబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి : జాతీయ ఫైలేరియా మరియు నులిపురుగు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ మండలంలోని అమరవరం ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత డిఇసి మరియు ఆల్ బెండజోల్ మందులు పంపిణీ కార్యక్రమమును సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి తో కలసి హుజూర్నగర్ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల పైబడిన చిన్న పిల్లలనుండి వృద్దుల వరకు అందరూ ఆరోగ్య కార్యకర్తల సూచన మేరకు తప్పకుండా ఈ మందులు వేసుకోవాలన్నారు గర్భవతులు దీర్ఘకాలిక రుగ్మతులతో బాధపడేవారు ఈ మాత్రలు తీసుకోరాదని తెలియజేశారు ఇంటి చుట్టూ పరిసరాలలో ఉన్న మురుగునీటిలో గుడ్లు పెట్టి వృద్ధి చెందే కూలెక్స్ దోమ ద్వారా ఒకరు నుండి మరొకరికి ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు ఈ వ్యాధి కాళ్లకు మాత్రమే కాక మనిషి శరీరంలోని వివిధ భాగాలకు వచ్చే అవకాశం ఉందన్నారు అందుకే గ్రామాల్లో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు ప్రతి సంవత్సరం ఒకసారి ఈ మందులు వేసుకోవడం వల్ల భవిష్యత్ తరాల వారికి ఫైలేరియాసిస్ నుండి విముక్తి కల్పించి ఫైలేరియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చని తెలియజేశారు అందుకే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హుజూర్నగర్ నియోజకవర్గం లో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఫైలేరియా మరియు నూలు పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్ పురుషోత్తం వెంకటేశ్వర్లు ఆశా కార్యకర్త స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

హుజూర్నగర్ అక్టోబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి : మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను వెంటనే అరికట్టాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య సూర్యపేట జిల్లా కార్యదర్శి దేవవరం మల్లీశ్వరి ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఒక ప్రైవేట్ పాఠశాలలో ఎల్కేజీ చదువుతున్న చిన్నారిపై జరిగిన అఘాయిత్యం పై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని అదేవిధంగా ఢిల్లీకి చెందిన ఓ ముప్పై ఆరేళ్ల మహిళపై యూపీలోని ఘజియాబాద్ లో ఐదుగురు వ్యక్తులు దారుణ రీతిలో సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు అంతేకాక నిర్భయ అత్యాచారాన్ని తలపించేలా ఆమెను క్రూరంగా హింసించినట్లు తెలుస్తోంది అత్యాచార అనంతరం ఆమె కాళ్లు చేతులు కట్టేసి ఓ బస్తాలో కుక్కి రోడ్డు పక్కన పడేసి పోయారు బాధితురాలు ఢిల్లీ ఆస్పత్రిలో కోల్కుంటుంది ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు చెప్పారు బాధితురాలికి న్యాయం జరగాలని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకులు శోభారాణి ఇందిరా ఝాన్సీ విజయ దుర్గ రాణి ప్రమీల పుల్లమ్మ వీరమ్మ నాగమణి ఇందిరా కృష్ణవేణి రమ వెంకట్ లక్ష్మి వెంకట్రామ తదితరులు పాల్గొన్నారు





## ఏసీబీ కి పట్టుబడ్డ మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల వ్యవసాయ అధికారి ఏ వెంకటేష్వర్ రెడ్డి లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వేముల విజయ్ బాలాపూర్ హైదరాబాద్ అతను సీడ్స్ షాప్ లైసెన్సు గురించి భువనగిరి మండల అధికారిని సంప్రదించగ లైసెన్స్ కొరకు రెండు లక్ష రూపాయలు అడగడం జరిగింది. అడ్వాన్సుగ లక్ష రూపాయలు ఇచ్చిన వెంటనే ఏసీబీ రైడ్ చేయడంతో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డి ఎస్పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా బి శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు. అలాగే ఎవరైనా లంచాలు అడుగుతే వెంటనే ఏసీబీ కి ఫిర్యాదు చేయాలనీ కోరారు. బి,రామారావు ఇన్స్పెక్టర్ బి, వెంకటరావు ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## పై చదువుల కొరకు పేద విద్యార్థి కి లాప్ టాప్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

వెల్దండ వార్త న్యూస్ అక్టోబర్ 20 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం పలుగు తండాకు చెందిన మూడవ సుప్రియ కు లాప్టాప్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరప్రసాద్ రెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆ దిశగా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కృషి పేదరికం అడ్డొచ్చిన ఎన్నికష్టాలైనా .ఎదుర్కొని ఉన్నత0గా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు వెల్దండ మండల పరిధిలోని పలుగు తాండాకు చెందిన పేదింటి గిరిజన విద్యార్థిని మూడవత్ సుప్రియ ఎన్ టి యు లొ విద్యను అభ్యసిస్తోంది విద్యార్థిని చదువులకు ల్యాప్ టాప్ అవసరం ఉండడంతో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన అరవై వేల రూపాయల విలువ గల ల్యాప్ ట్యాప్ ను గురువారం విద్యార్థినికి వర ప్రసాద్ రెడ్డి అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్యం ఉపాధి అవకాశాలు మెరుగు పడినప్పుడే పేదరిక నిర్మూలనసాధ్యమవుతుందని కార్యక్రమంలో .ఎంపీటీసీ మోతీలాల్ నాయక్ సర్పంచ్ భాకయా నాయక్ ఫౌండేషన్ సభ్యులు రమేశ్ యక్ .వార్డు సభ్యులుగోపాల్ .దేవా దశరథ్ అంజ్యశంకర్ .రవి. శివ తో పాటు తదితరులు






## మునుగోడు పద్మశాలి కుల బాంధవులారా తస్మాత్ జాగ్రత్త



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 20 : ఇకనైనా మునుగోడు పద్మశాలీలు మేలుకోండి పద్మశాలి రాజ్యాధికారాన్ని సాధించుకోండి అని నందనవనం కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగిశెట్టి ధనుంజయ్ విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు లో పద్మశాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం సిద్ధ శుద్ధి లేదు మునుగోడులో 39వేల ఓట్లు అధికమైన ఓట్లు మన పద్మశాలు ఉండగా వారికి సీటు ఇవ్వకుండా వేరే వారికి సీటు ఇచ్చి మన పద్మశాలిని కించపరిచేలా ఈ రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుంది మన ఓటును మాత్రం వాడుకుంటుంది మనకు మునుగోడులో కాకుండా ఇప్పటివరకు ఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు కానీ ఇవ్వలేని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మనం ఈ మనో మునుగోడు ఎలక్షన్ లో మన పద్మశాలీల సత్తాను చూపెట్టాలని నా కోరిక మీరు ఏ పార్టీ డబ్బులు ఇచ్చినా తీసుకొని పద్మశాలీలు మాత్రం ప్రతి ఒక్కరూ నోటాకు ఓటును వేసి పద్మశాలీల సత్తా ఏంటో టిఆర్ఎస్ ప్రభుత్వానికి తెలిసే విధంగా వారికి బుద్ధి చెప్పాలని నా మనవి. మునుగోడు లో పద్మశాలీల ఓటు నోటా కు వేసి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి పద్మశాలి కుల బంగారం కోరారు



## గడపగడపకు తిరిగి ప్రధాన పార్టీల అభ్యర్థుల అవినీతి రంగు బయటపెడతా.

### కందండి మణిపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం లో టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ అభ్యర్థుల డబ్బు మద్యం పంపిణీ జోరుగా సాగుతుందని ప్రధాన పార్టీ ల అభ్యర్థుల అవినీతిని ప్రజలకు అర్ధమయ్యేలా వివరిస్తున్నానని తెలిపారు. తన కిటికీ గుర్తుకు ఓటు వేస్తానని ప్రజలు తనతో తెలుపుతున్నారని నాకు ప్రజల మద్దతు లభిస్తుందని అన్నారు



## మునుగోడు లో ఇంటింటి ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : మునుగోడు నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం చేస్తు ప్రజల కష్టాలను తెలుసుకుంటూ మీ వెన్నంటే ఉంటూ మీ సమస్యలను పరిష్కరిస్తారని ప్రతి గడపకు తిరిగి పార్టీ నిలబెట్టిన కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకోవడం జరిగింది కల్వకుర్తి జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్

## బిజెపి పై ప్రజాభిమానాన్ని చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్న తెరాస, కాంగ్రెస్



వార్త మిర్రర్ ,యాదాద్రి : మునుగోడు ప్రజలలో రోజురోజుకీ బిజెపి పై పెరుగుతున్న అభిమానాన్ని చూసి ఓర్వలేకపోతున్న టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు గ్రామాలలో బిజెపి పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కావాలని ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని బిజెపి నాయకుడు ముఖేష్ యాదవ్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా ముకేష్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రచారాన్ని అడ్డుకుంటే స్థానిక నాయకులకు ఒకరికి 5000 రూపాయల చొప్పున ఇస్తామని మభ్య పెట్టి ప్రచారాన్ని అడ్డుకుంటున్నారని, టీఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా మునుగోడు గడ్డపై కాషాయం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజగోపాల్ రెడ్డి ని ఓడించడానికి టీఆర్ఎస్ నుంచి 86 ఎమ్మెల్యేలు 14 మంత్రులు సాక్షాత్తు ముఖ్యమంత్రి కూడా ఒక ఊరికి ఇన్చార్జిగా ఉండడం టీఆర్ఎస్ ఎంత నీచ రాజకీయానికి దిగజారింది అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత నీచమైన రాజకీయం చేయడం సరైంది కాదని హెచ్చరించారు.



తెలంగాణ భవన్ లో మంత్రి కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీ లో చేరిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

# టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న మునుగోడు ప్రజలు

**మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**18వేల కోట్ల కాంట్రాక్టుల కోసమే బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

**రాజగోపాల్ రెడ్డి మోసం చేశారు, ఈసారి ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి**

**కృష్ణా జలాలు తెచ్చి మునుగోడు ప్రాంతం సస్యశ్యామలం**

**దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



నాంపల్లి అక్టోబర్ 20 వార్తా మిర్రర్ : మునుగోడులో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం నాంపల్లి మండలం వడేపల్లి గ్రామంలోమునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వచ్చేనెల 3న జరుగనున్న మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభర్ధించారు. కాంట్రాక్టు కోసం కక్కుర్తి పడి బీజేపీలో చేరి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఉపఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. 18వేల కాంట్రాక్టు ఇస్తారనే కమిట్మెంట్ తో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని ఆయన ఆరోపించారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బరితెగింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీజేపీ ఎంత ఖర్చుపెట్టినా గెలవదని ఆయన చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని అన్నారు. టీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశా, నిర్దేశం చేశారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వలాభం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మారారని విమర్శించారు.వ్యవసాయ రంగంలో అద్భుతాలను సృష్టించాలనే ఉద్దేశంతో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జ్ గా కొనసాగుతూ విశేష సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. కారు కు ఓటు వేస్తే, రైతు బంధుకు, రైతు బీమా కీ, 24 గంటల కరెంట్ కు, కేసీఆరే కిట్టుకు, కళ్యాణ లక్ష్మికి ఓటు వేసినట్లు అని ఆయన తెలిపారు.బిజెపి కి ఓటు వేస్తే, గ్యాస్ ధరలు, పెట్రోల్ ధరలు, నిత్యావసరాల ధరలు పెరుగుతాయి అని ఆయన తెలిపారు.16 లక్షల ఉద్యోగాలు దేశంలో ఖాళీ ఉన్నాయి.టిఆర్ఎస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే టిఆర్ఎస్ మధ్య, ప్రజల్ని మోసం చేసే బిజెపి మధ్య ఎన్నికలు అని ఆయన అన్నారు.రాజగోపాల్ రెడ్డి మోసం చేశారు, ఈసారి ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి అని ఆయన కోరారు.కృష్ణా జలాలు తెచ్చి మునుగోడు ప్రాంతం సస్య శ్యామలం కావడం జరిగింది అని ఆయన అన్నారు.రైతుల్లో నవచైతన్యానికి సీఎం కేసీఆర్ నాంది పలికారు.అన్నదాత మృతి చెందిన వారం రోజుల్లో రైతు బీమా పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి సర్కారు రూ.5 లక్షలు అందజేస్తున్నదని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా రూపాంతరం చేశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించనున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రకటన అనంతరం దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతోందన్నారు. రాజకీయంలో పెను ప్రకంపనలు చోటు చేసుకున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు కేసీఆర్ కు మద్దతుగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లా ప్రవీణ్ రెడ్డి, టి వియన్ రెడ్డి,కంకణాల వెంకట్ రెడ్డి,సిరందాసు కృష్ణయ్య, రాజినేని వెంకటేశ్వర్ రావు,ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ బుషిపాక లీలప్రియనగేష్,ఎంపీటీసీ బెక్కం రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు జటాగోని శ్రీశేలం,మాజీ సర్పంచ్ వట్టికొడు సుధాకర్,చపాల యాదయ్య,నర్సింహ,సీపీఐ నాయకులు వెంకటయ్య, యాదయ్య,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,ఇలియస్ పటేల్,పొట్ట మధు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**మునుగోడు లొ కాంగ్రెస్ గేలుపు ఖాయం**

**దేవరకొండ మాజి ఎమ్మెల్యే బాలు నాయక్ ,కేతావత్ భీల్యా నాయక్**



మర్రిగూడ అక్టోబర్ 20 వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా గురువారం నాడు మర్రిగూడ మండలలో పరిధిలో లెంకలపల్లి,వట్టి పల్లి గ్రామాలలొ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పర్యటించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ తమ అమూల్యమైన ఓటుని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేయాలని అభ్యర్థులను కోరారు..మునుగోడు లో ఎగిరెది కాంగ్రెస్ పార్టీ జెండా అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనులు గోవర్ధన్ రెడ్డి సేవలను గుర్తు చేస్తూ పాల్వాయి స్రవంతి నీ గెలిపించుకునే బాధ్యత మనపైన వుందని తెలియజేశారు. ఇక్కడ జరిగే ఎన్నిక అవినీతి పరులకు మునుగోడు ప్రజల ఆత్మాభిమానానికి జరుగుతున్న ఎన్నికలు ఇక్కడ కాంగ్రెస్ గెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జీల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,సూర్యపెటా కాంగ్రెస్ నాయకులు పటెల్ రమెష్ రెడ్డి,సీరాజ్ ఖాన్,యువజన కాంగ్రెస్ నాయకులు రాంసింగ్ నాయక్,దెవదాస్, యాదయ్య, నాగెష్, అంజయ్య, మెతిరాం, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## మునుగోడు నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం: డాక్టర్ రవి నాయక్

మర్రిగూడ అక్టోబర్ 20 వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కొరకు మునుగోడు నియోజకవర్గం లో గురువారం నాడు కడిల్ బాయ్ తండాలో పిసిసి మెంబర్ డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్ లు అందచేశారు. కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న మునుగోడు ప్రజలు ఇంటింటి ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపూర్ మండలం కడిల్ బాయ్ తండలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జబర్ లాల్ నాయక్, హన్మ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను నాయక్, గోవర్ధన్,రమేష్, కిషన్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో హెూలియ దాసరిలదీ కీలకపాత్ర

**హెూలియ దాసరి కులన్ని ప్రభుత్వం గుర్తించాలి : రాష్ట అధ్యక్షులు జాంగీర్**

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : తెలంగాణ ఉద్యమంలో హెూలీయ దాసరులది ప్రత్యేక పాత్ర అని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలని హెూలియ దాసరి రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు జాంగిర్ కోరారు.మండల కేంద్రంలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు తెలంగాణ ఉద్యమ సమయంలో వీరి బాగోతాలను వీధి వీధినా తిరుగుతూ దీక్షలో పాల్గొని పాల్గొన్న ఘనత అన్నారు నేడు సినిమాలు,మొబైల్ లు వచ్చే సన్నివేశాలను చూస్తున్నారు కానీ మాలాంటి కళాకారులను గుర్తించలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఆర్థికంగా రాజకీయపరంగా లేకపోవడంతో మా కులాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మా కులస్తులను గుర్తించి సంక్షేమ సంక్షేమ పథకాలను అందించి తాసిల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. యాదాద్రిలో కుల భవనాన్ని నిర్మించి ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావుల యాదయ్య, మండల అధ్యక్షులు రావుల సైదులు, నాయకులు వెంకన్న, శివాజీ , ధనంజి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘాల మద్దతు టిఆర్ఎస్‌కే

**గీత కార్మికులను గుర్తించింది సీఎం కేసీఆర్**

**గౌడ సంఘాల జేఏసీ అధ్యక్షులు**

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్**

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : గీత కార్మికులను గుర్తించి సమచిత స్థానం కల్పించింది సీఎం కేసీఆర్ అని గౌడ సంఘాల జేఏసీ అధ్యక్షులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్ అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన హైదరాబాదులో గీత కార్మికుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దాదాపు పదివేల మంది హాజరవుతారన్నారు.బూర నర్సయ్య గౌడ్ 8 ఏళ్లు ఎంపీ పదవిలో ఉండి సరైన గౌరవం దక్కలేదని పార్టీ మారడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. పార్టీలో తనకు ప్రాధాన్యం తగ్గినట్లు బూర నర్సయ్య గౌడ్ తమ దృష్టికి తేలేదని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గౌడ సంఘాల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని టిఆర్ఎస్ పార్టీ గెలుపులో తాము కూడా భాగస్వాములు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, నాయకులు వీరమల్ల వెంకటేష్ గౌడ్ దేవేందర్,నీళ్ల లింగస్వామి పాల్గొన్నారు








# ఎన్నికలకు బలగాల బృందం సిద్ధం..

## సంస్థాన్ లో ఫ్లాగ్ మార్చ్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు యాదాద్రి డిసిపి నారాయణరెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏసిపి ఉదయ్ రెడ్డితో కలిసి కేంద్ర బలగాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ సిబ్బంది 200 మంది సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.స్థానిక శివాలయం వద్ద వాహనాలను తనిఖీ చేశారు.ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కాని, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కాని ఓటు వెయ్యమని ఇబ్బందులకు గురిచేసినా, డబ్బులు ఆశ చూపినా, ఓటర్లకు మద్యం సరఫరా చేసినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్ గౌడ్, ఎస్సై యుగంధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డిఓ ఆఫీస్‌లో రాజకీయ పార్టీలతో మీటింగ్

పరకాల వార్త మిర్రర్ : పరకాల ఆర్డిఓ కార్యాలయంలో గురువారం ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత అధికారులకు పోలింగ్ సెంటర్లు ప్రజలకు సమీప ఏరియాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ సెంటర్లలో ఓటర్స్ సంఖ్యను తగ్గించాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆర్డిఓ, పరకాల తహసీల్దార్, బీఆర్ఎస్ పరకాల పట్టణ అద్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, పాల్గొన్న , బీఆర్ఎస్ మునిసిపల్ వైస్- చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, బిఆర్ఎస్ ఆత్మకూరు బొల్లోజు కుమార్, బొచ్చు భాస్కర్, చేరిపెల్లి శంకర్, లక్కం కుమార్, తుమ్మల అరుణ్ అన్ని రాజకీయపార్టీల , నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# కౌన్సిలర్‌ను పరామర్శించిన చైర్ పర్సన్

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణ మున్సిపల్ 13వ వార్డ్ కౌన్సిలర్ శనిగరపు రజనీ అమ్మ కాంపెల్లి ఐలమ్మ అనారోగ్యంతో మరణించగా. పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సొద అనిత రామకృష్ణ వారి తల్లి నివాసానికి వెల్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలయజేశారు. చైర్ పర్సన్ తో కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, గొర్రె స్రవంతి రాజు, దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్,అడపా రాము, పసుల లావణ్య రమేష్,బండి రాణి సదానందం గౌడ్, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి,ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం గ్రామంలో బిజెపి తరపున జీవిత రాజశేఖర్ ప్రచారం

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 20 : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో సినీ నటులు జీవిత రాజశేఖర్ బిజెపి తరపున ప్రచారం చేసినట్టు యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కరిమికొండ అశోక్ ఒక ప్రకటనలో తెలియజేశారు, జీవిత రాజశేఖర్ ప్రచారంతో గ్రామంలో ఒక కొత్త ఉత్సాహం నెలకొన్నదని అశోకు తెలియజేశారు. ఎలక్షన్ల తేదీ దగ్గరికి వస్తున్నా కొద్ది బిజెపిలో కొత్త ఉత్సాహం నెలకొంటుంది అని కరింకోండ అశోక్ తెలిపారు జీవిత రాజశేఖర్ కు గ్రామంలోని మహిళలు బ్రహ్మరథం పట్టారు, దీన్ని బట్టి బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘనవిజయం సాధిస్తారని కరిమ్కొండ అశోక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు





# నారాయణపురం మండలంలో ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

వార్త మిర్రర్, నిఘా ప్రతినిధి : మునుగోడు నియోజకవర్గంలో బిజెపికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని బిజెపి నాయకుడు చిలువేరు జంగయ్య తెలిపారు.గురువారం సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని 96 బూతులో ఇంటింటికి తిరిగి రాజగోపాల్ రెడ్డి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మునుగోడులో బిజెపి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బిజెపి వైపు ఉన్నారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో గునుగంటి రాజు, చిలువేరు యాదయ్య, శీను, లింగారెడ్డి, అశోక్, కృష్ణ, శివ పాల్గొన్నారు.

# స.హ చట్టం దుర్వినియోగం చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు

## కేసు నమోదుకు సిద్ధమైన పోలీసులు

వార్తా మిర్రర్ ప్రతినిధి, భువనగిరి :సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నటువంటి నల్గొండ వాసి ఎర్ర మాద కృష్ణారెడ్డి పై చౌటుప్పల్ పట్టణ పోలీస్ స్టేషన్లో చౌటుప్పల్ మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు ఫిర్యాదు చేశారు. గురువారం రోజు వార్త మిర్రర్ దినపత్రికలో ప్రచురితమైన వార్త స్పందించిన చౌటుప్పల్ మండల పంచాయతీ కార్యదర్శుల ఫిర్యాదుతోపోలీసులు కేసు నమోదుకు సిద్ధమయ్యారు. కార్యాలయపు పని వేళలు ముగిసిన అనంతరం కూడా మహిళా పంచాయతీ కార్యదర్శులను వేధింపులకు గురి చేస్తూ, సమాచార హక్కు చట్టానికి సంబంధంలేని విషయాలను అడుగుతూ సమాచార హక్కు చట్టం ద్వారా మీ ఉద్యోగాలు తీసివేస్తానని బెదిరిస్తూ కార్యదర్శులు ఇంటికి వెళ్లిన అనంతరం కూడా వాట్సాప్ మెసేజ్ లు చేస్తూ రేపు మధ్యాహ్నం ఒకటి గంటల వరకు నాకు సమాచారం ఇవ్వనివారు గేటు బయటే నిలబడాలని బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేసినాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.. తాను రేపు మళ్లీ వస్తానని చెప్పి బెదిరించి వెళ్లిన వ్యక్తి సమాచారం సరిగ్గా ఇవ్వనివారు పదివేల రూపాయలు ఇవ్వాలని తమ ను బెదిరించారని వెల్లడించారు.

వార్తామిర్రర్ ఎఫెక్ట్



# విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై అవగాహన ఉండాలి

## ఏ రాజకీయ పార్టీని ఎన్నుకోవాలో విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండాలి: ప్రధానోపాధ్యాయులు సుందర్ పాల్



వార్త మిర్రర్ జడ్చర్ల : చదువుకుంటూనే సామాజిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకుంటూ అసాంఘిక శక్తులపై పోరాటం చేసేవాడు విద్యార్థి అని ప్రధానోపాధ్యాయులు సుందర్ పాల్ అన్నారు, తిరుమలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు నిర్వహించారు, విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ ఎన్నికలలో పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే , ఎంపీ పదవులకు ఎన్నికలు నిర్వహించారు, అసెంబ్లీ ఎన్నికలలో పదవ తరగతి విద్యార్థి కాకరజాల సాయి తేజ పెన్ను గుర్తుకు ప్రత్యర్థి పై 127 ఓట్ల తేడాతో విజయం సాధించింది, పార్లమెంటు అభ్యర్థిగా పదో తరగతి విద్యార్థి వీరస్వామి షార్పునర్ గుర్తు ప్రత్యర్థి పై 79 ఓట్ల తేడాతో విజయం సాధించారు, ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సుందర్ పాల్ మాట్లాడుతూ నిస్వార్థపు ఆలోచనలు, దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదం చేస్తాయన్నారు, యూనివర్సిటీలో విద్యార్థి యూనియన్ నేతలుగా ఎదిగిన అనేకమంది దేశానికి ప్రధానులు, రాష్ట్రపతులు, ఆయా రాష్ట్రాలకు సీఎంలుగా ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు, పాఠశాల దశ నుంచే ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమాజానికి, దేశానికి నిస్వార్థంగా పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారన్నారు, గతంలో విద్యార్థులలో ప్రశ్నించే తత్వం ప్రతి విద్యార్థులో ఉండటంతో విద్యాసంస్థలు బాధ్యతయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి కాంత్, హనుమంతు, కేశవులు ,మురళీకృష్ణ ,మంజు భార్గవి, బసయ్య, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందినాయి: మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ఎక్కడ పోయి ప్రజలను కలిసిన మా ఇంటికి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందినాయని మేము తప్పకుండా కారు గుర్తుకు ఓటు ఇస్తామని చెప్తున్నారు అని అన్నారు. మునుగోడులో ఉప ఎన్నిక రావడానికి ఒక వ్యక్తి వ్యాపార స్వలాభం కొరకు. భారతీయ జనతా పార్టీ కుట్ర వలన ఎన్నిక వచ్చిందని ప్రజలకు అర్థమైందని అన్నారు ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# దళిత బంధు కారులను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జెడ్పిటిసి భరత్ ప్రసాద్ పోతుగంటి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చారగొండ మండలం దళిత బందు ద్వారా మంజూరైన ఇద్దరు లబ్దిదారుల 2 కారు లు ప్రారంబించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్ ప్రసాద్ మరియు ఎంపీపీ సామ మనోహర వీరితో పాటుగా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఆర్థిక సాయం అందించిన రాజ్‌గోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల పరిధిలోని కోర్ర తండా గ్రామానికి చెందిన కోర్ర లచ్చిరాం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయన్నీ వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కోర్ర శంకర్ నాయక్,కోర్ర నాను నాయక్ కోర్ర శీను నాయక్, శంకర్ నాయక్ నరేందర్ నాయక్ పాల్గొన్నారు.

# నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోనే పని చేస్తా: ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బిర్ల ఆయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : నాపైన వస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.నేను ఆలేరు నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమాలు చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నరు..నేను నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటాను.ఆలేరు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తోనే సేవలు చేస్తూ,నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అండగా ఉంటాను..ఇలాంటి అసత్య ప్రచారం చేసిన వారి పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయబోతున్నాను.గత 30సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ కార్యకర్త స్థాయి నుండి టీపీసీసీ మేంబర్ గా ఎన్నికై, ప్రజల్లో నా పై పెరుగుతున్న ఆదరణ ఓర్వలేని వారు బిజెపి పార్టీ లోకి వెళ్తున్నట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ తో ఆలేరు ప్రజల కోసం నా ప్రయాణం ఉంటుంది.



# చిట్యాల మండలంలో బిజెపిలో చేరిన మాజీ జెడ్పిటిసి రవీందర్ శేపూరి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం లో గల మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ టిఆర్ఎస్ రెబల్ కాండక్ట్ గా ఉన్న రవీందర్ బిజెపిలో చేరడంతో ఉన్నతరణంలోపాండవ ముదిరాజ్ మత్స్యకార్మిక సంగం తరుపున గొడుగు బలప్ప,పల్లెమోని చెన్నయ్య గొడుగు బాలకిషన్ పల్లెమోని నర్సింహ దుద్దు చంద్రం రెపక ప్రణయ్ దొంతరబోయిన బిక్షం దుద్దు శ్రీకాంత్ పల్లెమోని నాగేందర్ తదితరులు పాల్గొన్నారు శేపూరి రవీందర్ ను సన్మానం చేయడం జరిగింది



## ఆమనగల్ 11వ వార్డులో కరెంటు స్తంభాల ను నిర్మిస్తున్న కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్

వార్త మిర్రర్ అమంగల్ : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ 11 వ వార్డు ఆదర్శ నగర్ కాలనీ లో విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందిపడుతున్న కాలనీవాసుల కౌన్సిలర్. యాదమ్మ శ్రీశైలం యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణం స్పందించి నాలుగు స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ యాదమ్మ బైకనీ శ్రీశైలం యాదవ్ జెనిగల గిరి యాదవ్ సముద్రాల వెంకటేష్ యాదవ్ బైకనీ శివ తదితరులు పాల్గొన్నారు



## ఫైలేరియా మాత్రల పంపిణీ

హుజూర్ నగర్ అక్టోబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండల పరిధిలో కట్టవారిగూడెం బోదకాలు మరియు నట్టలు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని కట్టవారిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ మీసాల అపర్ణ, ఉప సర్పంచ్ గండె ఉపేందర్ రావులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా డీఈసీ, ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీచేస్తుందని, రెండు సంవత్సరాలు నిండిన వారందరూ మాత్రలు వేసుకోవాలని సూచించారు. మురుగు నీటిలో వృద్ధిచెందే క్యూలెక్స్ దోమ ద్వారా ఫైలేరియా వ్యాప్తి చెందుతుందని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఈ వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మన్సూర్ అలీ, ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్ మీసాల అరుణ, అంగన్వాడి ఆయా రాయిరాల అరుణ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## దేవరకొండ ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక

దేవరకొండ అక్టోబర్ 20 వార్త మిర్రర్ : దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు కళాశాల కమిటీలు, కళాశాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నల్గొండ విభాగ్ సంఘటన మంత్రి బోద లక్ష్మణ్, ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని అయన తెలిపారు. నూతన కమిటీగా ఎన్నికైన వారుఆదర్శ కళాశాల అధ్యక్షుడిగా రమావత్ మధు కళాశాల కార్యదర్శిగా నగేష్ భవిత కాలేజ్ అధ్యక్షుడిగా కట్టనబోయిన అనిల్ కళాశాల కార్యదర్శిగా వై.సాయిశ్రీజ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యకర్తలు గణేష్ సతీష్,మధు,జగదీష్,వంశీ,శివ, సంతోష్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## జెసిబి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ఈరోజు పోలీస్ శిక్షణ అభ్యర్థులకు వీఎంహెచ్ గ్రౌండ్స్ వాకర్స్ సీనియర్ సిటిజన్స్ సభ్యులకు గత రెండు రోజులుగా జరుగుతున్న విషయంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవ రెడ్డి సుధీర్ రెడ్డి కొత్తపేట రైతు బజార్ వెనక కాళీ స్థలాన్ని శుభ్రం చేయిస్తానని హామీ ఇచ్చారు గురువారం ఉదయం జెసిబి కి కొబ్బరికాయ కొట్టి సలాం శుభ్రం చేసే పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తో పాటు వాకర్స్ మరియు సభ్యులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలోని పండగ చెందిన గుండెపోటుతో మరణించిన వ్యక్తి గురించి సమాచారం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి. గుండె పోటుతో చనిపోయిన కుటుంబానికి 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు

## జిల్లా ఏర్పాటు ఉద్యమంలో ప్రైవేట్ విద్యసంస్థలు భాగస్వామ్యం అవ్వాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమానికి మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ విద్య సంస్థలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయి.మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని హౌసింగ్ బోర్డు లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో జిల్లా ఏర్పాటు ఏర్పాటు విషయమై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని చెప్పారు. జిల్లా ఏర్పాటు ప్రజల అందరి ఆకాంక్ష అని నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యమములో తాము పాల్గొని ఉద్యమిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ కె, జయరాజాన్ హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు జ్వాలా వెంకటేశ్వర్లు, సయ్యద్, మోసిన్,జహంగీర్, ప్రసాద్, నవీన్,అనిల్,వినోద్,ఝన్సీ తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్న ఆల్ మై ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు

### అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయల సహాయం



దేవరకొండ అక్టోబర్ 20 వార్త మిర్రర్ : తెలిసి తెలియని వయసులో ఆలుముకున్న అందమైన బంధం స్నేహం... కుల మత భేదాలకు అనిర్వచనం ఈ స్నేహం... నిస్వార్థంతో ప్రతి వ్యక్తికి చేరువయ్యే అందమైన బంధం నీ స్నేహం...... వాళ్లు అంత ఒకే ఊరికి చెందిన చిన్ననాటి స్నేహితులు వారు అంత కలిసి మెలిసి ఆడుతూ ,పాడుతూ చదువుకున్నారు. ఇందులో కొందరు మంచిగా చదువుకొని అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ ,దేశాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్నారు. కొందరు హైదరాబాదులో స్థిరపడి మంచి మంచి పొజిషన్లో ఉన్నారు. అంతేకాదు వారు ఎప్పటికీ తాము చదువుకున్న అందరం చిరకాలం గుర్తుండే విధంగా "ఆల్ మై ఫ్రెండ్స్ "గ్రూపును ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరము జనవరిలో గెట్ టు గెదర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకొని అందరూ కలుస్తూ ఉంటారు. ఇలాంటి సమయంలో తమ గ్రూపులోని ఎవరికి ఏ ఆపద వచ్చినా మేము ఉన్నామంటూ ముందుకు వచ్చి తమ తమ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తున్న ఆల్ మై ఫ్రెండ్స్ గ్రూపుకు ఒకసారి వాట్సాప్ చెప్పవలసిందే!! ఇలాంటి సమయంలో దేవరకొండ పట్టణానికి చెందిన కర్నాటి ఆంజనేయులు తమ తోటి కలిసి చదువుకొని హైదరాబాదులో ప్రవేట్ ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే నెల రోజుల క్రితం అతనికి పేరాల్సిస్ స్ట్రోక్ రావడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులతో పాటు, స్నేహితులంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బజారుకు చెందిన కర్నాటి ఆంజనేయులు తమతోపాటు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1989- 90 సంవత్సరంలో పదవ తరగతికి చదువుకున్నాడని తోటి స్నేహితులైన కమ్మరి భాస్కరాచారి, వైఎస్ కరుణాకర్ తెలిపారు. ఇటీవల పెరాలసిస్ స్ట్రోక్ రావడంతో చేతిలో చిల్లి గవ్వలేక నామమాత్రంగా వైద్యం చేయించుకుంటున్నాడన్న విషయం ఆల్ మై ఫ్రెండ్స్ గ్రూపులో సమాచారాన్ని స్నేహితుల ద్వారా తెలుసుకున్న గ్రూప్ సభ్యులు అందరూ కలిసి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం హైదరాబాదులో వారి కుటుంబ సభ్యులతో పాటు ఆంజనేయులకు వారి నివాసంలో అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా భాస్కరాచారి, కరుణాకర్, మాట్లాడుతూ గతంలో సైతం ఆల్ మై ఫ్రెండ్స్ సభ్యులు దేవరకొండ పట్టణానికి చెందిన గోలి శ్రీకాంత్ అనే విద్యార్థి పేగు కు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఉండడంతో విట్టి విషయమై అమెరికాలో స్థిరనివాసం ఏర్పరచుకున్న ఆల్ మై ఫ్రెండ్స్ సభ్యుడు నల్లమాద దేవేందర్ రెడ్డి తెలియపరచగా తన స్నేహితుల ద్వారా 5 లక్షల 30 వేల రూపాయలను అందించి అతని ప్రాణాలను కాపాడాడు. అంతేకాకుండా ఆల్ మై ఫ్రెండ్ గ్రూప్ సభ్యుడు చిలకమర్రి కృష్ణమాచారి గత సంవత్సరం క్రితం కరోనా వ్యాధికి గురై మరణించడంతో అతని కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఆల్ మై ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు 1,80,000 అందించారని వారు తెలిపారు. అంతేకాకుండా ఒక ఆల్ మై ఫ్రెండ్స్ సభ్యులే కాకుండా ఎవరికి అయినా ఆపద వచ్చిన సరే ఆల్ మై ఫ్రెండ్స్ సభ్యులకు తెలియజేస్తే తమ వంతు ఆర్థిక సహాయం చేస్తామని ఆల్ మై ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ కరుణాకర్. కమ్మరి భాస్కరాచారి. సిరందాస్ యాదగిరి .కొలుకులపల్లి అనిల్ కుమార్. పున్న నాగరాజు. కసిరెడ్డి రవీందర్ రెడ్డి. ముసిని అంజన్. పులిపాటి ధనంజయ్. ఇప్ప జయరాం రెడ్డి .శ్రీశైలం. తదితరులు పాల్గొన్నారు.

# బిసిఐ నియమాలకు అనుగుణంగా పద్ధతులు అవలంబించాలి: అక్కల రమేష్ అసిస్టెంట్ ప్రాజెక్టు పి యు మేనేజర్

రేగొండ : వార్త మిర్రర్ : అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందాలంటే రైతులందరూ తప్పకుండా బీసీఐ ,మంచి పత్తి విధానాలను, నియమాలకు అనుగుణంగా పద్ధతులను అమలు చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ యూనిట్ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు, కొటంచ గ్రామంలో గ్రామ కార్యకర్త కప్పల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ మారి స్వచ్ఛంద సేవా సంస్థ%ం% ప్రజ్వల్ రైతు ఉత్పద్దాల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి బిసిఐ, బెటర్ కాటన్ ఇనిషియేటివ్, ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న రైతులందరూ పత్తి రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే బీసీఐ నియమ నిబంధనలకు అనుగుణంగా రైతులు పద్ధతులను అమలు చేయడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల నేరుగా పత్తి మార్కెటింగ్ గ్రామాలలో రైతుల వద్ద వచ్చి పత్తిని కొనుగోలు చేస్తారని వివరించారు, కావున రైతులందరూ తప్పకుండా బీసీఐ నియమాలకు నిబంధనలకు అనుకూలంగా పద్ధతులు అవలంబించాలని సూచించారు. రైతులు వరద నీటికి భూసారం కొట్టుకపోకుండా ఉండాలంటే రైతులు యొక్క క్షేత్రాలలో చుట్టూరంగా మొక్కలు నాటుకోవాలని సూచించారు. అట్లాగే అదనపు ఆదాయం సమకూర్చుకోవాలంటే పండ్లతోటలను అంతర పంటగా సాగు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పబ్బు శ్రీనివాస్ నాయినేని రామారావు, శివాజీ వేముల భద్రయ్య శంకర్ ఉప సర్పంచ్ శ్రీరాములు మహేందర్, చాంద్ పాషా గ్రామ రైతులు, శంకర్, సంతోష్, భద్రయ్య, రాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో కాంగ్రెస్‌దే విజయం: దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్



మర్రిగూడ అక్టోబర్ 20 వార్త మిర్రర్ : రాబోయే మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి గెలవటం ఖాయమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం మర్రిగూడ మండలం వట్టిపల్లి. పద్మశాలి కాలనీ,మరమ్మా కాలనీ,రాజపేట తండా లలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని మాధవరెడ్డి .పీసీసీ సభ్యులు కొండూరు గ్రామ ఇంఛార్జీ సిరాజ్ ఖాన్.యూవజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రాంసింగ్ నాయక్.స్థానిక కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి. శేఖర్. మల్లేష్ యాదవ్. సుధీర్.కుమార్. రాజు. తదితరులు ఉన్నారు...

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి మండలం , కల్వకుర్తి మున్సిపాలిటీ లో కళ్యాణ లక్ష్మి 68 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్ ప్రసాద్ వీరితో పాటుగా ఎంపీపీ సామ మనోహర గారు మరియు అధికారులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు





## బాధిత కుటుంబానికి పరామర్శ

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలోని 12 వ వార్డులో ఆటో డ్రైవర్ "జూపాక మోజెస్" పరమపదించగా. బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను "జూపాక మోజెస్" పార్థివదేహానికి పూలమాలలువేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తనతో స్థానిక కౌన్సిలర్ బండి రాణి-సదానందం గౌడ్, దామరంచపల్లి సర్పంచ్ జూపాక నీలా -నీలాంబ్రం, ఎంపీటీసీ బొట్ల కవిత- రవిసామ్రాట్, ధర్మారం మాజీ సర్పంచ్ ఈసంపల్లి బుచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు బొచ్చు భాస్కర్, పసుల తిరుపతి, జూపాక దాసు జూపాక బాబూరావు, చిలుక వంశీ, ఎండీ. రహీమ్, జూపాక మొగిలి, దుప్పటి మహేందర్ పాల్గొన్నారు.



### తెలంగాణ ఉద్యమ నాయకురాలు బెల్లి లలిత భేల్లి కృష్ణ కుటుంబాన్ని కలిసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

కద్దాల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 20 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కద్దాల్ మండలంలోని నాయకులు కలిసి తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలిత కుటుంబం బెల్లి కృష్ణ ని భువనగిరి లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ సభ్యులు క్యామా శివ, ఎర్రోళ్ల వెంకటేష్ ,బోల్ల పాండు ముదిరాజ్ ,దండుగుల సాయి ,వరికుప్పాల మహేష్, కేషని బాలకృష్ణ, పరిద్, గజ్జల దేవి గౌడ్ నాయకులు పాల్గొన్నారు



## భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న తీవ్ర అన్యాయాన్ని, వివక్షను చూశాక ఆ పార్టీలో కొనసాగడంలో ఏమాత్రం అర్థం లేదని భావిస్తూ, భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉంటామంటు భారతీయ జనతా పార్టీ చేసిన వాగ్దానాలను నమ్మి ఆ పార్టీలో చేరడం జరిగింది. అయితే మాజీ ఎమ్మెల్యేగా, సీనియర్ నాయకునిగా రాజకీయాల్లో దాదాపు రెండున్నర దశాబ్దాల అనుభవం ఉన్న నాకు ఆ పార్టీలో చేరిన నాటి నుంచి అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయి. పార్టీలో నాలాంటి బీసీ నాయకులను పట్టించుకునే వారే లేరు. పైగా ఈమధ్య కాలంలో పదే పదే తెలంగాణ రాష్ట్రానికి, బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలకు వ్యతిరేఖంగా ఆ పార్టీ తీసుకుంటున్న పలు నిర్ణయాలు ఆ పార్టీలో కొనసాగకుండా చేశాయి. అని అన్నారు